

ఓ బస్ స్టాప్...

ఓ అందమయిన అబ్బాయి...

'మరింత అందమయిన అమ్మాయి...

అమ్మాయి అబ్బాయిని చూసింది—"చాలబాగున్నాడు స్మార్ట్" అనుకుంది.

అబ్బాయి కూడా అదే టైములో చూశాడు— "చాలా చాలా బాగుందిసుమా" అనుకున్నాడు.

అమ్మాయి అబ్బాయి వంక, అబ్బాయిఅమ్మాయివంక క్షణమాత్రం చూసుకున్నారు. అమ్మాయి సిగ్గుపడిపోయింది. తల వంచుకుంది. అబ్బాయి సిగ్గుపడాలి కాబోలు అనుకున్నాడు, బోలెడు సిగ్గుపడి పోయాడు.

"కోటేరేసిన ముక్కు, కవ్వించే కళ్లు...నూనూగు కోర మీసం...సన్నంగా...పొడవుగా చాలా బావున్నాడు..." వర్ణించుకుంటుంది మనస్సులో.

సంపెంగ పువ్వులాంటి ముక్కు, చిలిపికళ్లు, ఎర్రటి పెదవులు, సన్నంగా...పొడవుగా...అబ్బే! మరీ అంత పొడవుకాదు— ఒక మోస్తరు పొడవని సవరించుకొని మనసులో గట్టిగా ఆనందపడి పోయాడా అబ్బాయి.

అబ్బాయి చేతిలో పుస్తకాలు, జేబులో పెన్ను చూసి "చదువుకుంటున్నాడు కాబోలు" అనుకుంది అమ్మాయి.

అమ్మాయి చేతిలో పుస్తకాలు, వేనిటీబ్యాగు చూసి కాలేజి విద్యార్థినై వుంటుందని గుండెలో తృప్తిగా చిన్నగా నవ్వుకున్నాడు తనలో తనే.


ఇంతలో చాలమంది అమ్మాయిలు వచ్చారు. ఆమె వాళ్లలో కలిసిపోయింది. వాళ్లు బెంగాలీలో మాట్లాడుకుంటూ మధ్యమధ్య నవ్వుకుంటున్నారు—అబ్బాయికేమీ బోధపడలేదు.

* * *

ఆ అందమయిన అబ్బాయి పేరు కృష్ణమోహన్. కలకత్తాలో యం. బి. బి. యస్. చదవటానికిగాను వచ్చాడు. వచ్చి వారం కూడా కాలేదు. నగరం క్రొత్త. భాష క్రొత్త. నివాసం సౌత్ కలకత్తా రాష్‌బిహారీ ఎవెన్యూలో. కాలేజి దూరమైనా సౌత్ ఇండియన్స్...హోటల్స్ అచటనే హెచ్చుగా ఉండటంచేత తప్పనిసరిగా—ఉండక తప్పక—ఉంటున్నాడు.

పదిగంటలకు ఐదు నిముషాలు ఎగస్ట్రా అయింది. నెంబర్ టెన్ బస్సు గరియా హాట్ రోడ్ బస్ స్టాప్ వద్దకు వచ్చి ఆగింది. కొద్దిమంది దిగారు. చాలమంది ఎక్కారు. ఆ అబ్బాయి అమ్మాయిలమధ్య పడ్డాడు. తనప్రయత్నం లేకుండగనే వాళ్ళ త్రోపులకు బస్సులోకి వెళ్ళిపోయాడు.

నలిగిపోయాడు పాపం అబ్బాయి. మడత నలుగని తెల్లనిబట్టలుకూడా నలిగిపోయాయి. ఉంగరాల క్రాఫింగు గింగురులెత్తి చిందర వందరగా నాట్యంచేసింది. ఛీ...ఛీ...అని విసుక్కున్నాడు. "క్రొంగ్రొత్త బట్టలు పాడు. ఈ వెధవబస్సులకు కెపాసిటీ... 'ఫ్యూ' సిస్టమని...ఏమైనా ఏడిస్తే కను కనా...అనీ యీసడించుకుంటూంటూండగా...ఉండగా...అమ్మాయిల స్పర్శ సుఖంవలన కలిగిన మధురానుభూతులు విపినకోణాల్లో కన్పించేసరికి... రనాలేగుయి పద్ధతేభా...వుంద" నుకున్నాడు.



క్రిందభాగంలో ఖాళీ లేకపోవటంవలన పై అంతస్తులోకివెళ్ళి కూర్చున్నాడు. తన లాగే, ఖాళీ లేకపోవటంతో, కొంతమంది అమ్మాయిలు పైడెక్ లోకివచ్చి కూర్చున్నారు.

ఆ-చిలిపి కళ్ళమ్మాయి కూర్చోటానికి సీటులేక నిలబడివుంది. ఆమె అలావూచ పట్టుకొని నిలబడ్డంచూచి - సహించలేక, తనలో తనే... తన మనస్సులోనే కొట్టు మిట్టాడుకపోయాడు.

అబ్బాయి గుండెల్లో అభిమానమో - ప్రేమో ... జాలో ... మరేదో చెప్పలేము గాని—కలుగుటచేత తను కూర్చున్న సీటు నుంచి లేచిపోయాడు. ఆ జాలిగుండెల అబ్బాయి లేవటంతోనే, ప్రక్కనేవున్న మరొక బెంగాలీపద్దుకూడా లేవక తప్పింది కాదు. కొత్తసీటయిన అమ్మాయిలు కనిపిస్తే చాలు యీ కాలేజీ కుర్రకారుగుండెల్లో 'గేలంట్రీ' ప్రవేశించేస్తూ వుంటుంది యిటువంటి సమయాల్లో - ఇదేం బాగులేదు, నన్ను అనవసరంగా నిలబెట్టివేశావురా భిషవా" అన్నట్లు ఆ బెంగాలీ పద్దులోనుంచి పైకి పొడుచుకొచ్చిన గ్రద్దముక్కు ముఖంపై తిష్ట వేసిన గుంటలోచనాలలోనుంచి చూచాయి చూపులు మిగ్గున. కోపాన్ని భరించలేక జగ్గన పొడుంకాయలాగి ఒక చిటికెడు, మరో అర...బర్రునపీల్చేశాడు గ్రద్దముక్కు లోకి గ్రద్దముక్కుగల ఆసామి.

అబ్బాయి సన్నగా నవ్వుకున్నాడు.

అమ్మాయి మరీ సన్నగా నవ్వుకుంది.

ఇద్దరూ వేరువేరుగా నవ్వుకోవటం ఏమంత బాగుండదని ఒక్కసారే నవ్వేశారు అతన్ని చూస్తూ.

ఆ నవ్వుకు తట్టుకోలేక 'బ్రూట్స్' అను కుంటూ క్రిందకు దిగిపోయాడు.

ఆ మాటకు అబ్బాయి తెల్లటి ముఖం మరింత తెల్లబడిపోయింది.

అంతకుముందే పాలిపోయిన అమ్మాయి ముఖం మరింత పాలిపోయింది అబ్బాయి తెల్లబోయిన తెల్లముఖం చూడ్డంతోనే.

పాలిపోయిన ముఖంగల అమ్మాయి వెంటనే తేరుకొని 'కూర్చోండని' తనప్రక్క గ్రద్దముక్కు ఆసామీ ఖాళీ చేసిపోయిన సీటు చూపించింది.

గుండెలు గుభేలుమన్నాయ్ 'కృష్ణమోహన్' అని వ్యవహరింపబడే ఆ మెడికల్ స్టూడెంటు గుండీల వెనుక నున్నగుండెలు. అయ్య బాబో! కూర్చోవటమే ఏమిటీ !!! ఒక అమ్మాయి ప్రక్కన!! అందు నా కాలేజీవిద్యార్థిని ప్రక్కన!!! మరీ చిలిపిగాచూచే ఆ చిలిపికళ్ళ అమ్మాయి ప్రక్కన... తను... కూర్చోవటమా!!... అబ్బే! యిది ఎన్నటికీ జరుగనిపని...ఆంధ్రదేశంలో పుట్టి పెరిగినతను ...అమ్మాయిలంటే అల్లంతదూరాన నిల్చునే అబ్బాయిలు ... అబ్బాయిలంటే మరింత అండే మరొక యింతదూరంగా నిల్చునివుండే అమ్మాయిలుగల మనుష్యలోకంనుంచి మనిషిగా వచ్చినతను ఈ అమ్మాయిప్రక్క నిస్సంకోచంగా ఎలా కూర్చోటం అబ్బా! అనుకుంటూండగా "ఈ వారం రోజుల్లో... యీ బెంగాలీ మనుష్యులమధ్య మనిషిగా మసలిన తను కూర్చోవచ్చునని...కూర్చోగల నని" కూర్చుండబడిపోయాడు.

'థేంక్స్' చెప్పాలికదాని... చెప్పబోయే సమయంలో కాకీగుడ్డల కండక్టరు టిక్కెటంటూ ఎదురుగా నిలబడ్డాడు.

అమ్మాయి వేనిటీ బాగు తెరచింది.

ఈలోనే అబ్బాయి ఒక రూపాయి కాగితంతీసి కండక్టరు చేతిలో వుంచాడు.

కండక్టరు 'కొథాయ్' అన్నాడు.

ఎవ్వడా యీ కొకతాయి-చటుక్కున అనేశాడు.

చటుక్కున నవ్వేసింది అమ్మాయికూడా. ఆ నవ్వుకు ఆమె చెవులనున్న బెంగాలీ రింగులుకూడ ఆనందం యిముడ్చుకోలేక ఊగిపోతూ తెగనవ్వేస్తున్నాయ్.

అబ్బాయిమాత్రం నవ్వకుండాసీరియస్ గా తెగఆలోచించేస్తున్నాడు 'కొథాయ్' అనేపదాన్ని అర్థంకారకు. ఎక్కడకు అని తట్టేయటంతో 'చిత్తరంజన్ హాస్పిటల్' అనేశాడు గభగభా.

కండక్టరు రెండు టిక్కెట్లు మిగతా చిల్లర డబ్బులు యిచ్చిపోయాడు.

కుర్రాడు 'స్టన్' అయిపోయాడు.

కుర్రది అంతకుముందే 'స్టన్' అయి పోయింది.

వెనుకనుంచి ఆమె స్నేహితురాండ్రు కావించే గుసగుసలు...పకపకలు...వికవికలు వినిపిస్తున్నాయ్.

కృష్ణమోహన్ సిగ్గుగా ఆమె కళ్ళలోకి చూచాడు. ఆమె కూడ సిగ్గుతో అతని కళ్ళలోకి చూచింది. అతనికవ్వించే కంటి, క్రింద రెప్ప పైనున్న పెద్దచారను చూసి ఏమిటో ఏమిటో అనుకుంది మనస్సులో.

కృష్ణమోహన్ అమ్మాయివడిలో నున్న పుస్తకాలు చూశాడు. అట్టపై వ్రాసింది ఘట్టిగా మనస్సులో యిలా చదువుకున్నాడు "బాణి...ఇంటర్ మీడియట్...ఫస్టియర్ లేడీ బ్రాబగెన్ కాలేజ్"—అంతటితో సంతృప్తిచెందక ప్రత్యేకంగా 'బాణి' అనే మాటను పదిసార్లు అనుకున్నాడు. చాల తియ్యగావుందని యింకో పదిసార్లు మింగేశాడు. పదికి పదిసార్లు మింగేయటంచేత లోన యిముడ్చుకోలేక పైకి కక్కేశాడు... మృదువుగా...మధురంగా నెమ్మదిగా... ప్రియుడు ప్రేయసిని తన్మయత్వంతో పిల్చిన విధంగా 'బా...ణీ' అన్నాడు.

బాణీ అని పిలువబడ్డ ఆ పాలబుగ్గల అమ్మాయిబుగ్గలు సొట్టపడేలా నవ్వింది. ఆ నవ్వు దొంతరలు కృష్ణమోహన్ గుండెల్లో ఘటిగా...ఘాటుగా నాటుకున్నాయి.


'మీరు బెంగాలీయులేనా' సంశయంగా అడిగాడు ఇంగ్లీషులో యితరులకు వినిపించకుండా.

"ఎందుకంత సందేహం కలిగింది. తెలియటంలే" ఇంగ్లీషులోనే సమాధానమిస్తూ సన్నగా ఇంగ్లీషులోనే నవ్వింది.

పోనీ తెలుగుభాష ఏమైనా తెలుసునా... తెలియదు.

మరి యింతకు క్రితం తెలుగులో ఏదో అంటే అంత చటుక్కున ఎందుకు నవ్వేశారు. ఆమెకు తెలుగు తెలుసుండీ తెలియనట్టు నటించుతుందని భావించి అడిగేశాడు.

ఓహో ! అదా ! ఆ మాటల తీరును మీ ముఖకవళికనూబట్టి మీరేదో 'జోక్' లాంటిది పారేసుంటారని వూహించి నవ్వాను-చిన్నగా సన్నగా నవ్వింది.



'కొంపతీసి మన మైండ్‌లో చెలరేగే ఊహల్ని వూహించేయదుకదా' అని కొస్త జంకి, మైండ్‌ని కొస్త అదుపులో పెట్టుకోటానికి ప్రయత్నించి మరలా ఏమను కున్నాడో - ఏమో "ఎందుకులే...మన ఊహల్ని గ్రహించేసినందువలనవచ్చిన నష్ట మేమిటుంటుంది పైగా. ఆమెకు తెలియటం వలన మనకు కొంచెం శ్రమయినా తగ్గుతుందని" మరీ హెచ్చుగా వూహించేస్తున్నాడు.

మీ దేవూరు- బాణి ప్రశ్న యిది.

విశాఖపట్టణం కృష్ణమోహన్ సమాధానం.

అలాగా ఆమె ఆశ్చర్యం.

ఏమిటే! అతని ఉత్సుకతో కూడిన ప్రశ్న.

"అబ్బే ! ఏంలేదు. మీ రిక్కడ మెడికల్ కాలేజీలో చదువుచున్నారా ?" స్వీట్ గా అడిగింది అతని పుస్తకంపైనున్న-"కృష్ణమోహన్-ఫస్ట్ యం, బి. బి. యస్. నేషనల్ మెడికల్ కాలేజ్"-అనే లిఖితాన్ని చూసి.

'ఊఁ' అని తెలుగులో అనబోయి అమెకు తెలుగు తెలియదుకదా అని ఇంగ్లీషులోనే 'యస్' అన్నాడు.

మీ ఆంధ్రాలో మెడికల్ కాలేజీలు లేవా ! ఆశ్చర్యంగా కండ్లు తాటిస్తూ అడిగింది బాణి.

ఇన్‌సల్ట్—షేమ్ యిన్‌సల్ట్...ది గ్రేట్ యిన్‌సల్ట్ అనుకున్నాడు మనస్సులో "ఎంత మాట లేకేం...వున్నాయ్ - ఆ మాటకొస్తే మీ వెస్టు బెంగాల్ లో వున్న మెడికల్ కాలేజీలకంటె మా వే హెచ్చు. ఈమధ్యనే మరొకటి వెలిసిందికూడ" అన్నాడు కొంచెంరొప్పుతూ హృదయంలో పేరుకుపోయిన ఇన్ 'సాల్ట్'ని భరించలేక.

మరయితే ఇచ్చట కెందుకొచ్చారు అమాయకంగా అడిగింది బాణి.

"ఒహ్! అదంతా చెప్పాలీఅంటే చాలా టైము తీసుకుంటుంది. వినాలని కుతూహలం వుంటే చెప్పండి. మీకు ఖాళీగావున్నప్పుడు చెబుతాను. అదుగో మీ బస్ స్టాప్ వచ్చేస్తుంది" "కొంత ఆలస్యమైతే దానిపుట్టి మునిగిపోతుందికావల్ను" బస్‌స్టాప్‌ని తిట్టు కున్నాడు.

సాయంత్రం నాలుగున్నర గంటలకు మా కాలేజి విడిచిపెడతారు. మీకు వీలయితే ఆ ఎదురుగావున్న పార్కులో నా కోసం వెయిట్ చెయ్యండి వస్తా" అంటూ చిలిపి చూపులతో టా టా చెప్పి దిగిపోయింది.

బస్సుకదిలింది. కృష్ణమోహన్ మైండ్‌లో కూడ ఎన్నో ఆలోచనలు కదిలాడాయి— "ఈ బెంగాలీ అమ్మాయిలందరూ యింతే కావల్ను" కొత్తాపాతా అనేభేదమే లేనట్లుంది...ఎంతఫ్రీగా మాట్లాడింది...అదే ఆంధ్రాఅమ్మాయి అయితే...అమ్మో! ఇంకేమైనావుందీ...వీళ్లకు మగవాళ్లతోమాట్లాడే

# బస్ స్టాప్

టప్పుడు భయమేయదు కాబోలు వాళ్ళలా... అన్నట్లు అడగటం మరచాను.

"వురే! ఏంచేస్తున్నావురా? కొంపతీసి అమ్మాయిమీదకుకాని నీ మనస్సు పోలేదు కదా!!" అని ప్రశ్నించాడు తన మనస్సులో వున్న మడిసిని.

అరెరే...రె...రే కృష్ణా...రే...కృష్ణమోహనా! ఏమిట్రా! నీ చవటమాటలూ నీవూనూ...అందమయిన అమ్మాయి తారసిల్లి హృదయమిచ్చి పలుకరించి ప్రేమను చిలుకరిస్తే ఏవెధవాయన్నా ప్రేమించకుండా వుంటాడురా! ప్రేమించావేంరా" అని యిప్పుడట్రా అడుగుతా...ఇరవైయుగాల క్రితం ప్రేమించానురా!" అని ఉత్సాహంగా చెప్పుకుపోయాడు కృష్ణమోహన్‌లో ప్రేమించటమే పనిగా పెట్టుకొన్న మడిసి కృష్ణమోహన్‌తో.

కోయ్‌రా కోయ్...ఆఅమ్మాయి కన్పించి ఇంకా ఇరవై నిముషాలైనా అయిందో లేదో యుగయుగాలక్రితం...అదీ ఇరవై యుగాల ముందే ప్రేమించానని వాగుతావేంట్రోయ్. ఆ కోసేదేదో కొస్త వెనకాముందూ చూసు కొని కొయ్యరా కుంకా" అబద్ధం ఆడినందుకు భలే కోప్పడిపోయాడు కృష్ణమోహన్.

ఆ...ఆ...ఎంతమాటనేశావు నోటికొచ్చినట్లు తిట్టేయడమే ... వురేయ్ ఫూల్ ... ప్రేమంటే కొద్దిగానైనా అనుభవంలేని వెధవ సన్నాశి నీ కేమిట్రా తెలుసు - ప్రేమికుల చూపులు...ఆ చూపులకుండే శక్తులూ ... వాళ్లు మాట్లాడే భాషా...ఆ భాషకు ఉండే భాష్యంగురించీ కొస్త కాకపోతే కూస్త

> సినిమా హాలులో వెనుక వరుసలో యిద్దరు ఒకేతీరున గుసగుసలాడుతున్నారు.
>
> ముందు వరుసలో మనిషి:- ఒక్కముక్కకూడా వినుపించడంలేదు చస్తున్నాను.
>
> వెనుక వరుసలో ఆయన:- నేనూ! నాభార్య ఏదో మాట్లాడుకుంటుంటే మీరు వినవలసిన పనేముంది.
>
> రొండ్ల వెంకటరెడ్డి (హనుమకొండ)

యినా తెలుసురా...ప్రేమవాఙ్మయములో "నిముషమొక యుగమన్న మాట" కపడ్దార్ ! యిక ముందిలా వాగావంటే చంపేస్తా" కోపంతో కసిరేశాడు మడిసి.

త్రుళ్లి పడిపోయి ఈ లోకంలోకివచ్చాడు కృష్ణమోహన్. చూస్తే యింకేముంది — ఆ తర్వాత బస్‌స్టాప్‌లో దిగవలసిన తను—అది కాక మరొకటి...ఆ మరొకటికాక మరొక స్టాప్‌వరకూ వచ్చేశాడు.

* * *

సాయంకాలం నాలుగుగంటలకే పార్కులోకి హాజరయిపోయాడు కృష్ణమోహన్... కొంతసేపు అటూ ఇటూ తిరిగి వాచి చూసుకున్నాడు. నాలుగూ అయిదు నిముషాలు అయింది. ఒకసారి పార్కంతా సర్వే చేసి వచ్చాడు. నాలుగుంపావు అయింది. కొంతసేపుపోయాక మరలా చూసుకొన్నాడు. ఒక నిముషంమాత్రమే ముందుకు చూపించింది వాచీ...వెధవ్వాచీ ఇంక 'స్లో'గా తిరుగుతుందేటి చెమ్మా' అనుకున్నాడు. వాచీమీద ఛా...డ్డ కోపం వచ్చింది. విసిరి కొడదామనుకున్నాడు. కాని ఉదయం తనలోనున్న ప్రేమికుడు-క్షణమొక యుగం సుమీ ప్రేమికులకు—అన్నది జ్ఞాపకానికి రావటంతో ఊరుకున్నాడు.

అన్న టైముకు ఒకటిన్నర అండ్ పావు నిమిషం ముందుగానే వచ్చేసింది బాణి.

"బాణీ వచ్చేశావా ... రా అల్లక్కడ కూర్చుందాం" అని ఒక పూపొదరింటి దగ్గరికి తీసుకువెళ్లాడు.

బాణీ అనే అమ్మాయి కృష్ణమోహన్‌అనే అబ్బాయినిచూచి సిగ్గుతో తల క్రిందకుదించేసుకొంది. ఉదయం చూసినంత ధైర్యంగా చూడలేకపోతుం దతన్ని.

"ఇదేంటి ప్రొద్దుటకూ ఇప్పటికీ యీమెలో యింత తేడా వచ్చేసింది" అనుకుని అదేదో తెలుసుకుందామని ప్రేమ'కాల్' రావునీ పిలచి—"అరేయ్! ప్రేమకాల్ రావు ఏరా! అమ్మాయి అంత యిదయి పోతుం"దని అడిగాడు కృష్ణమోహన్.

"ఉష్!!! ఉండరా పానకంలో పుడకలా నీవొకడివి. అది ప్రేమ తాలూకూ మొదటి ఘట్టంలోని మొదటి నటనరా భాయ్... ప్రేమాస్వాదనలోనున్న నన్ను...నీవు చీటికీ మాటికీ డిస్టర్బ్ చేస్తూంటే, మరెప్పుడూ యీ అమ్మాయి నీచెంతకు రాకుండేటట్లు శపించెయ్యగల్ను. జాగ్రత్త...హుం... ఏమనుకుంటున్నావో" హుంకరించాడు ప్రేమకాల్ రావు...తారెక్కిపోయి వూరుకున్నాడు కృష్ణమోహన్.

అమ్మాయి కొద్దిగా తల పైకెత్తింది.

అబ్బాయి కొద్దిగా తల కిందకు దించాడు.

అమ్మాయి కనుగొనల్లోంచి సిగ్గుగ చూచింది.

అబ్బాయికూడ అలాగే యిమిటేట్

చేశాడు. అమ్మాయి చూపులు అబ్బాయిదగ్గరకు వెళ్ళక ముందే అబ్బాయి చూపులు అమ్మాయి దగ్గరకు వెళ్ళాలనుకొని—వెళ్ళలేక మధ్య దారిలో ఒండొకటి పరామర్శించుకొని...హత్తుకొని...

ముద్దు పెట్టుకొని వెనక్కు తమ తమ స్థానాల్లోకి వెళ్ళిపోయాయి.

ఉదయం నుంచీ రిహార్సల్స్ చేసుకొన్నదంతా ఆమె ముందు ధారాళంగా గొప్ప వకాల్తా పుచ్చుకున్న వాడిలా వక్తలా మాట్లాడేద్దామనుకున్నాడు కుర్రాడు. కాని నోరు విడివడందే. ఇదీ ప్రేమ ఘట్టాలలో ఒకటై యుంటుందని తలంచి, అది ఎన్నో ఘట్టంలోని సంఘటనో...దాని వివరాలేంటో కనుక్కుందామని నోరు తెరచి మరళ మూసేసుకున్నాడు—ఒకవేళ ప్రేమ కాల్ రావుమాంచి 'మూడ్'లో లేకపోతే గుండెలపై తంతాడనే భయంతో.

ఆ సంపెంగ ముక్కు అమ్మాయి కూడ క్లాసులో కూర్చొని ఏవో ఏవో ఆలోచించేసింది. ఏమడిగినా విడమర్చి చెప్పేసే వాటంలో వున్నాడా వుంగరాల జుత్తబ్బాయను కొని ఉన్న సంశయాలకు మరికొన్ని సంశయాలను కల్పించేసుకొని మరీ వచ్చింది. తీరా యిప్పుడు చూస్తే "నోరు పెకిలిరావటం లేదేమిటబ్బా" అనుకుంది.

క్షణాలు....నిముషాలు....కాదు కాదు యుగాలు యుగాలే దొర్లిపోతున్నాయి మూగపోయిన ఆ రెండు హృదయాంతరాంతరాంతరాళాల మధ్య.

ఇదేమిటబ్బా వీళ్ళిద్దరూ ప్రేమ భాష మాట్లాడుకుంటూ తనను పలుకరించక...విస్మరించినట్లున్నారనుకొని—అనుకోవటం వలన కలిగిన ఉడుకు మోత్తనం...నిస్పృహ...నిరాశలతో గభగభాపోయి గభుక్కున పశ్చిమ దిక్కునున్న నభోమండలంలో ఎర్రటి అగ్నిమంటలు రేపుకుని గభీలున ఉరికి ఆత్మహత్య చేసేసుకున్నాడు—ప్రతి జీవిని పలుకరించటమే పనిగా పెట్టుకొన్న లోకసంచారి సూర్యారావు.

విశ్వరూపం గల ఓ కొంత—పేరు సంధ్యాదేవనుకుంటా—ఆకుపచ్చ, బూడిదరంగు, వలుపు, నీలం వగైరా రంగుల సమ్మిశ్రితంతో అద్దకం చేయబడిన సన్నని నూలు చీర కట్టుకొనివచ్చి ఆ మూగ జీవులను చూసి—చూడలేక, సుదీర్ఘమయిన, సువిశాలమయిన తనచీర చెఱుగుతో వాళ్ళను కప్పేసింది. త్రుళ్ళిపడి చూసుకొన్నాయి ప్రేమపక్షులు...ప్రక్కను...పదిగజాల దూరంలో నిల్చుని చూస్తున్న 'దీపికా'రాణి తనను ప్రేమించలేదనే కోపంతో వ్రిగ్రుడ్డ చూసింది మెడికల్ విద్యార్థి కళ్ళలోకి.

మెడికల్ విద్యార్థుల్లో ఏముందని యీ విశ్వంలోనున్న ప్రతివస్తువు—ముఖ్యంగా అమ్మాయిలు—వాళ్ళ తండ్రులుకూడ యిలా ప్రేమించేస్తుంటారు" అనుకున్నాడు మెడికల్ విద్యార్థి.

ఇద్దరూ బయలుదేరారు...బస్సు ఎక్కారు...దిగారు...కొంతదూరం నడచి వెళ్ళారు...అబ్బాయిగది పలుకరించింది "ఏకాంతంగా వుండలేక నీ కోరకే ఎదురు చూస్తున్నా"నని.

రేపు మీరేమి చేస్తారు—బాణి అడిగింది.

మామూలే కాలేజీకి వెళతాను.

బాణి నవ్వింది. ఈ అమ్మాయికి ఎంతసేపూ నవ్వటం తప్ప మరేమీ తెలియదు కాబోల"నుకున్నాడు.

కుర్రాడేదో మా దీర్ఘంగా ఆలోచిస్తున్నాడని బహుశా తన నవ్వుగుతించే ఐ యుంటుందని "రేపు ఆదివారం కదండీ" అంది యిక అట్టే బాధ పెట్టటానికి యిష్టంలేక.

"ఓ! ఐయామ్ సారీ!" ఇంగ్లీషులోనే ఆశ్చర్యపడిపోయి ఇంగ్లీషాళ్ళలాగే భుజాలు రెండూ ఒకసారి పైకెగేసి క్రిందకు కుదేశాడు.

"రేపు మా యింటికి తీసుకువెళతాను. వస్తారా?" జవాబుకోరకు ఎదురు చూసింది.

'యా' అనబోయి అలవాటుగా 'ఊ' అనేశాడు.

*   *   *

ఘూర్కావాని సలామ్ రిసీవ్ చేసుకొని ఇద్దరూ పెద్ద బంగళాలోకి ప్రవేశించారు. ఆ బంగళా ఉంగరాల జట్టబ్బాయి ప్రేమించిన అమ్మాయి తండ్రిగారిది. బాణి డ్రాయింగ్ రూములోకి తీసుకవెళ్ళింది అతణి. స్పెన్సర్ సిగార్ పొగలు గ్రక్కుతూ రింగులు వదలుతుంది. ఆ రింగుల్లోంచి చూసేసరికి ఒక మానవాకారం కన్పించింది కృష్ణమోహన్‌కు.


"డాడీ! ఇతనిగురించే రాత్రి మీకు చెప్పాను" అని ఒకరికొకరిని పరిచయం చేసింది.

'గుడ్ మార్నింగ్ సార్' అని నమస్కరించి కొద్దిగా తలవంచాడు వినయాన్ని ఒకపాలు అతి వినయాన్ని నాలుగుపాళ్లు ప్రదర్శించాలనే ఉద్దేశ్యంతో—తలవంచేసరికి ఓ మాంచి విషయం జ్ఞాపకానికివచ్చేయటంతో, ఆయన పాదధూళి తీసుకోవటానికి వంగి, వాటకి 'బూట్సు' వుండటంచేత—నాటిధూళే తప్పని సరిగాతీసుకొని శిరస్సుపై రాసేసుకున్నాడా వుంగరాలజుత్తబ్బాయి వుంగరాలు చెదిరి పోకుండా.

ఆయన బలే ఆనందపడిపోయి "వియ్, బోయ్!...వాట్ ఎ నైస్ గై యు ఆర్!" అని ఆచారప్రకారం కౌగలించేసుకున్నాడు ఘట్టిగా తన అభిమానాన్ని "ఎక్స్‌ప్రెస్" చేయాలనే ఉద్దేశంతో—"ఇదేం బాగులేదు నేనుమాత్రం ఎందు కూరుకోవా"లని కుర్రాడి తలపై ముద్దు పెట్టేసుకొంది తనూ 'లైక్,




జలుబు జ్వరమా?

అమృతాంజనము
కొంచెం రాయండి

వెంటనే గుణం కనిపిస్తుంది
మీకు అమృతాంజనము ఎప్పుడు కావలసివస్తుందో మీకే తెలియదు. ఇంట్లో ఎప్పుడూ ఒక బుడ్డిని ఉంచండి. ఎంతైనా నమ్మకమైనది.

అమృతాంజన్ లిమిటెడ్
14/15, లజ్ చర్చి రోడ్డు, మద్రాసు-4
బొంబాయి-1, కలకత్తా-1, న్యూఢిల్లీ
JWT-AM 1095

సినిమానటులు
మీరు సినికొరగులుగా చేరి, నెలకు మంచి ఆదాయం పొందవలెనన్నచో నేడే మాకు వ్రాయండి. ఉత్తరప్రత్యుత్తరాలు ఇంగ్లీషు లేక హిందీలో వ్రాయవలెను.
BOMBAY FILM SERVICE
(A.M.W.)PHAGWARA(N.I







రెమి హాస్యనాటకం—ప్రతి శుక్రవారం రేడియో సిలోన్—41.75 మీటర్ల మీద సా॥ 6-30నుండి 6-45 గంటల వరకు వినండి


# బస్ స్టాప్

చేసినట్లు తెలియపరచటానికి గాను స్పెన్సర్ సిగార్.

కొంతసేపు అవీయివీ మాట్లాడుకున్నారు ముగ్గురూ "డాడీ! మీరెక్కడికో వెళ్లాలన్నారు కదూ!!"

అన్నట్లు మర్చేపోయాను మీరు మాట్లాడుతూ వుండండి...బాణీ అతనికి ఈ నగరం క్రొత్తకదూ చూడవలసిన ప్రదేశాలు చూపించకూడదు" చిన్న సలహాఒకటి పారేశారు పళ్ళమధ్యనున్న సిగార్ ప్రక్కనుంచి.

అయితే మాకు కారు వదలేసి మీరు 'టేక్సీ'లో వెళ్ళండి" ఉత్సాహంగా అంది.

ఛీఛీ! వెధవసలహా యివ్వక పోయినా బాగుణ్ను నాకేముప్పు తెచ్చిందని కోపంతో కసక్కని సిగార్‌ని కొరికిపారేసి పైకి సంతోషంతో" అల్ రైట్ అని వెళ్లిపోయారు.

సిగార్ బాధగా మూల్గింది.

డాడ్జికారు కాళీఘాటువద్ద ఆగింది. స్టీరింగుముందున్న పాలబుగ్గలమ్మాయి క్రిందకు దిగింది. ఇద్దరూ విడివిడిగా తర్వాత ఒకే మారుగా కాళీమాతను మనస్సులో ప్రార్థించుకొని విడివిడిగా తర్వాత ఒకేమారుగా కాళీమాత ఆశీర్వాదాన్ని పుచ్చుకున్నారు.

విక్టోరియా మెమోరియల్ హాలు వద్దకు వెళ్లేసరికి 'కాస్త రెస్టు తీసుకుంటా' నని కోరింది కారు. అరగంటకు పైగా విశ్రాంతితీసుకొని 'కర్...గుర్' అని శబ్దం చేసుకుంటూ బయలుదేరి దారిలోనున్న మ్యూజియంతో ముచ్చటలాడిందిముప్పావు... మరో ముప్పావుగంటసేపు, రెక్కసలుపుగా వుందని గ్రాండుహోటలు ఘూర్ఖావాడు రెక్కఝుడాయించి లాగి బాధ పోగొట్టగలడనే ఉద్దేశ్యం కలగటంతో అక్కడ ఆగి పోయింది గత్యంతరంలేక అందున్న అందమైన అబ్బాయి మరింత అందమైన అమ్మాయి హోటలులోకివెళ్లి ఆత్మారాముళ్ళను సంతృప్తిపరచుకొని తిరిగివచ్చారు.

రైట్! అని బయలుదేరిందికారు. డమ్‌డమ్ విమానాశ్రయంవైపు విమానమంత వేగంతో పరుగెడుతూ దారిప్రక్కనున్న జైన్ టెంపుల్ని (పరశురామ మందిరం) చూడటంతోనే ఒక్కసారే ఆగిపోయి ఒక అడుగు ముందుకువేసి మరోఅడుగు వెనక్కవేసి మరళా రెండడుగులు ముందుకువేసి ఆగిపోయింది. అరగంటవరకూ తేరిపారజూచి ఆఖరుసారిగా ప్రదక్షిణం చేసుకొని బయలుదేరింది విమానాశ్రయం వైపు.

ఆగినచోటల్లా వివిధకోణాల్లో...మాంచి

పోజుల్లో అమ్మాయికి ఫోటోలు తీశాడు అబ్బాయి—రోలీ ఫ్లెక్సు కెమేరాతో—అమ్మాయిమాత్రం తక్కువతిన్నదా తనకు నచ్చిన ఏంగిల్సులో అబ్బాయికి 'స్నేప్సు' లాగేసింది. ఇద్దరిచేతులమధ్యా పడి నలిగి నాలుగురీళ్ళు తమరూపాల్ని వివిధ రూపాల్లోకి మార్చుకున్నాయి.

*   *   *

ఒక ఆదివారం—ఉదయం పదిగంటలయింది. అమ్మాయిరాకకై అబ్బాయి ఎదురు తెన్నులుచూస్తున్నాడు. ఇండియన్ పంక్చుయాలిటీ మెంటైన్ చేయకపోతే 'యిన్‌సల్టు' గావుంటుందని ఓపదినిముషాలు లేటుచేసి పదీ పది నిముషాలకు కృష్ణమోహన్ గదిలో ప్రత్యక్షమయింది బాణి.

అబ్బాయికళ్ళు కాగడాల్లా వెలిగాయి.

అమ్మాయికళ్ళు మిలమిలలాడాయి.

కూర్చో 'బాణీ' కుర్చీ చూపించాడు. బాణీ కూర్చుంది.

"ఒరేయ్! కృష్ణమోహనా" ఏంచేస్తున్నావురా కుర్రనాగమ్మా అంటూ దభాలున తలుపు తోసుకుని గభాలున రూములోకి ప్రవేశించాడు- అతని స్నేహితుడు క్లాస్‌మేట్ అయినరత్నం. ఆ విసురుకు బోర్లపడబోయి, ఎదురుగానున్న అమ్మాయిని అదే క్షణంలో చూసేసి ఆబ్బేయిప్పుడు పడ్డం మరీ అంతమంచిది కాదని ... నెమ్మదిగా కాళ్ళు నిలద్రొక్కుకొని, నడ్డిమీద చెయ్యివేసి రెండో చేయి ఫేంటు జేబులో వుంచేసి, ఒక కాలు బెంచన్‌గా మరోకటి లూజ్‌గా వదిలి-నిలబడి పోయాడు. కనుగ్రుడ్లు గిరగిరా త్రిప్పేస్తూ.

"వీడెవడురా: సాతాని శవంలా సమయానికి ఎదురయ్యాడు"-పైకి అనలేక మనసులో అనుకుంటూంటూనే పైకనేశాడు.

"అరేయ్! వురేయ్!!...ఏమిట్రా అంత మాట నేశావ్" అమ్మాయి ఎదుట ఛెడామడా తిట్టేస్తున్నందుకు సిగ్గుపడిపోయాడు రత్నం.

"ఏడిశావ్ కానీ వెధవాయనం నోరుమూసు కూర్చో" అంటూ "వీడు స్నేహితుడు...ఈమె మిస్ బాణి, స్నేహితురాలు" అని ఒకరికొకరిని పరిచయం చేశాడు.

'లక్-టు-మీట్-యు' అని చేయి ముందుకు చాసింది. 'షేక్ హేండ్' ఈయటానికి గాను ఆ అబ్బాయి స్నేహితురాలు.

అబ్బాయి స్నేహితుడు పొంగిపోయి చేయి ముందుకు చాచబోయి-అది వణికే పరిస్థితిలో వుందని కాస్త ముందుగా తెలిసుకోన్న వాడవటం చేత-'హిందూ యిజం' నిపాటేస్తూ నమస్కారం పెట్టేశాడు కాస్త చిరునవ్వు జోడిస్తూ.

వురే! 'చాపపిల్ల' (కలకత్తాలో ఆంధ్ర విద్యార్థులు బెంగాలీ అమ్మాయిలని ముద్దుగా పిల్చుకునే మాటయిది) లావుందిరా!" రత్నం తెలుగులో అడిగేశాడు మదిలో కలిగిన సంశయాన్ని భరించలేక.

ఒరే! సపవా!...ఒరే సనవాయనం "లావుందిరా" అంటావేమిరా, కన్పించటంలే...నీవు నీ వెధవ సంశయాలూను"

ఆరి నీ చవట...తిట్టబోయి ఊరుకున్నాడు ఆ అబ్బాయి స్నేహితుడు తన స్నేహితుణ్ణి "వురే! ప్రేమించావేమిట్రా! అహ మనలో మనమాటస్మీ...నాకు తెలియకడుగుతున్నా." నడ్డిమీద చేయి వేసుకొనే అబ్బాయి నెమ్మదిగా అడిగాడు.

ప్రేమించటం ఏమిట్రా నీతలకాయ్ అపని చూసిన క్షణంలోనే అయిపోయింది. ఇక మిగిలింది కూడ త్వరలో.

నడ్డిమీద చేయి అబ్బాయి ఉండబట్ట లేక "ఎట్రోయ్-పెళ్ళా" అని అడిగేశాడు అర్జెంటుగా.

అవునన్నట్లు తలవూపి, కాలరెత్తి చిన్న పోజుయిస్తూ ఆమెదెస తిరిగాడు. అమ్మాయి ఏమిటీ 'బోరు' అన్నట్లు కళ్ళు చిట్లించింది.

ఓరినీ చవటా మీ బాబొప్పుకుంటాడ్రా? ఇది జరుగని పని అన్నట్లు తల అడ్డంగా త్రిప్పాడు రత్నం.

"ఓరేయ్ వెధవాయనం చవటాయనం సనవాయనం. నిస్నేహారత్నాకరం ... ఖరం "నీలా నీబాబు ఉహూ నీతాత తాత్తాత. తాత ముత్తాతలు ఒప్పుకోలుతో పనిలేదురా మనకు" ఛెళ్ళున నడ్డిమీదకొడుతూ భళ్ళునవ్వేశాడు. నడ్డిమీద చేయి క్రిందకు దిగజారి పోయిందా అమాయకరావు పొందే రత్నాఖరం అని పిలువబడ్డ రత్నాకరంకు.

అమ్మాయి తెగబోలెడు నవ్వేసింది.

ఉడుకు మోత్తనం వచ్చి వెళ్ళిపోతాడని ఎక్స్‌పెక్టు చేసిందేమో యింకో బోలెడు నవ్వేసింది,

ఇద్దరూ అంత యిదిగా అంత అదిగా తెగ తెగా తెగా తెగ నవ్వేస్తుంటే తనునవ్వక పోతేభా...వుండదని తెలతెలపోయేముఖంలో వెలవెలబోయే నవ్వుకొంత నవ్వేసి...రక్షిగా లేదని మానేసి-తపీలున నడిమీద చేయివేసుకొని యిక అచ్చటుంటే వున్న మర్యాద కాస్త వూడేలా వుందని స్నేహితునికి 'టా...టా' చెప్పి తనస్నేహితుడు చెప్పే 'తా...తా'ను రిసీవ్ చేసుకోకుండానే వడివడిగా వెళ్ళిపోయేడు—రత్నాఖరం సారీ...కరం.

వాళ్ళమధ్య జరిగిన సంభాషణంతా ఇంగ్లీషులోకి ట్రాన్స్‌లేట్ చేసి చెప్పాడు కవ్వించే కళ్ళుగల అబ్బాయి చిలిపికళ్ళ అమ్మాయికి.

ఇద్దరూ నవ్వుకున్నారు. వాళ్ళలా నవ్వుకుంటూంటూంటే - కిటికీ వూచల్లోంచి

(54-వ పేజీ చూడండి)



# నారసింహ లేహ్యం
బంగారుతో చేరినది. మేహము, నిశ్శ్వాశ, నిస్సత్తువ వగైరా హరించి బలము రక్తవృద్ధికల్గించును. 20 రోజుల డబ్బి రు.3-8-0. పోస్టేజి రు.1-1-0

పి. సి. ఏ. అండ్ కంపెనీ ఆయుర్వేద సమాజం, పెరిదేపి (PO) నెల్లూరుజిల్లా.

## RATNAM'S N-OIL
అంగవరములు బలహీనత చెంది, చిన్నదినచో తిరిగి యథాప్రకారం అయి పూర్తి సౌఖ్య మనుభవించుటకు 50 సం॥ ప్రఖ్యాతి కలది. 1 సీసా రూ. 10 లు వి. పి. 1-4-0 కావలసినవారు ముందుగా 1-4-0 పంపేది. ఇందులో స్పెషల్ రకం అర్జంటుగుణమునకు రూ. 25-0-0 లు.

డాక్టర్. రత్నం సన్స్, (Estd 1904) మలక పేటబిల్డింగ్స్, ఆజంపూరాగామా రోడ్ దగ్గర, హైదరాబాద్-24 (ఆంధ్రప్రదేశ్)

# మీకు కావలసినవి
**జీవిత రహస్యాలు:-** ఈపుస్తకంలో మీ దాంపత్యజీవితాన్ని పరిపూర్ణ ఆనందమయం చేసుకోడానికి మీరు వెంటనే తెలుసుకోవలసిన అనేక కొత్తరహస్యాలున్నాయి. వెల రు. 3-50.

**యువతి:-** యువతులను గురించి మీ రెప్పుడు కనివిని ఎరుగని అనేక కుతూహల విషయాలమయం వెల రు. 3-50.

**సంతానం:-** దాంపత్యజీవితాన్ని గడుపుతూ కూడా సంతాననిరోధానికి 22 నవీన మార్గాలు. వెల రు. 3-50.

**ఆమ్మకరహస్యాలు:-** మీ ఆదాయాన్ని ఎక్కువ చేసుకోటానికి అనేక కొత్తదార్లు. వెల రు. 6.

**ఆత్మజ్ఞానము:-** శరీరానంతరం ఆత్మనుగురించి, ఇదివరకెవ్వరికీ తెలియనివి, పరిశోధకులు కొత్తగా కనుగొన్న అద్భుత విషయాలు. వెల రు. 2-50.

**ఉద్యోగదర్శిని:-** మన దేశంలో గల అన్ని రకాల ఉద్యోగాలు, కావలసిన అర్హతలు, పొందేమార్గాలు. వెల రు. 5

ప్రైవేటు రచన ఎ. ఎస్. మూర్తి ఎం. ఏ.

డబ్బు ముందుగా పంపనవసరంలేదు పోస్టు ఖర్చులు ఉచితం. దేశసేవ ప్రచురణలు, ఏలూరు (ఆంధ్రకు) ఉత్తరం [illegible] వి.పి. [illegible]

SWASTIK

వాళ్ళని పరిశీలిస్తున్న 'సూర్యా'రావు ఉండలేక ఫక్కున ఒకనవ్వునవ్వి - అంతటితో ఊరుకోలేక ఫకాలున మరోసారి నవ్వి తర్వాత ఫకఫకా నవ్వుకుంటూ-నల్లగా... సుబ్బుగా మహాకాయం గలిగిన 'మేఘాల్' రావు వెనక్కుపోయాడు.

* * *

వాళ్ళిద్దరూ మొదటిసారిగా చూసుకున్న

## బస్ స్టాప్

(21-వ పేజీ తరువాయి)

క్షణంగడిచిపోయింది. మరోక్షణం వచ్చింది. అదికూడ గతించిపోయింది—ఆరోజుపోయి మరోరోజు వచ్చింది...అదికూడా పోయింది—ఆ నెలను నెట్టి మరోనెల వచ్చింది...దాన్ని మెడపట్టుక గెంటి యింకొక నెల వచ్చింది.

కాలం గతించినకొద్దీ వాళ్ళ మనస్సులు దగ్గఱ పడిపోతున్నాయి...పోయాయి... వాణీహృదయంనిండా కృష్ణమోహనే. ఆమె తలపులన్నీ అతనిపైనే. కృష్ణమోహన్‌లో




# సమ్మోహనకరమైన నవయువ్వన ముఖలావణ్యాము!

మైసూరు చందనపు సబ్బు క్రమము తప్పక వాడినయెడల మీరు పొందగలరు. ఇందులో కలిసియున్న చందనపుతైలము మీ చర్మమును ఆరోగ్యకరంగా వుంచి, మీ ముఖ లావణ్యము నకు నవ యువ్వనపు మెఱుగు నిచ్చును. శరీరాన్ని అంటిపెట్టుకొని యుండే చందనపు సువాసనను మీరు మిక్కిలి యిష్టపడెదరు.

MYSORE
**Sandal**
SOAP




వివేచనపరులకు
తృప్తినిచ్చే సబ్బు

గవర్నమెంటు సోప్ ఫ్యాక్టరీ, బెంగుళూరు

కూడ 'డిటో'.

ఆ చిలిపికళ్ళమ్మాయి కంటిపాపలో తన చిత్రాన్ని చూసుకొని మురిసిపోతాడు కృష్ణమోహన్. ఆమె కంటిలోకి ఎప్పుడు చూచినా తన ప్రతిబింబం కనిపిస్తుంటే...తనను ఎంత ప్రేమించకుండా ఉంటే ఆమె కళ్ళల్లో తనను నిలుపుకొని వుంటుంది?!" యిలా ఆలోచించుకుంటూ ఉబ్బితబ్బిబ్బయి పోతూ వుంటాడు.

వాణికూడ ఆకర్షించే కళ్ళుగల అబ్బాయి కండ్లలోకి చూసి అలాగే 'ఫీ' లవుతూ వుంటుంది.

* * *

..........

ఓరోజు కూడావిడిగా అతని గదిలోకి వచ్చింది వాణి. వస్తూనే "మోహన్" చిన్నపుడు నీవొక అమ్మాయిని ప్రేమించావు కదూ" అని అడిగింది.

"చిన్నప్పుడుమాటకేం యిప్పుడు మాటేమిటి??అయినా ఎవరినబ్బా ప్రేమించాను?? చిన్నతనంలో ఎంతమందినైన ప్రేమించి వుండవచ్చు. ఆ ప్రేమ యీ ప్రేమలాంటిది కాదుగదా...దాన్ని ప్రేమ అనేకంటే... యిష్టత...మరేదో అనటం మంచిది"-ఆలోచిస్తున్నాడు.

మీది వైజాగ్ కదూ?...

"మాది వైజాగని ఏనాడో చెప్పానుకదా! మరలా ఎందుకీ చొప్పదంటు ప్రశ్న" అనుకున్నాడు.

మీ నాన్నగారు సింధియాలో ఉద్యోగం చేసేవారు...అవునా?...ఆయనతో నేవుద్యోగం చేస్తూ మీయింటిప్రక్కనే మరొకాయన వుండేవారు. ఆయనకొక అమ్మాయి వుండేది ...అవునా?కాదా??ఆ అమ్మాయికి అప్పుడు ఏడుసంవత్సరాలుండేవి...ఇదంతా యిప్పటికి తొమ్మిదిసంవత్సరాలక్రితం మాటలే... ఒప్పుకుంటావా? లేదా?" వరుసన ప్రశ్నల వర్షం కురిపించేసింది.

కృష్ణమోహన్ తొందర తొందరగా తన జీవిత పుటలను వెనుకకు తిప్పేస్తూ తొమ్మిది సంవత్సరాలక్రితం వ్రాయబడ్డపుటలను చూస్తున్నాడు. అక్షరాలు మాసిపోయాయి. కొన్ని చెరిగిపోయాయి. మాసినవాటిని జాగ్రత్తగా చూస్తూ చెరిగినవాటిని జ్ఞప్తికి తెచ్చుకుంటూ ఆలోచించి అందు సమన్వయించేలా చూసుకొంటూ-చదువుకుపోయాడు. అంతా ఆమె చెప్పినట్లుండడంతో ఆశ్చర్యపోయి కళ్ళప్పగించి చూస్తున్నాడు.

అతని చూపుల నర్థంచేసుకొని "ఆ అమ్మాయి నాస్నేహితురాలు, నా ప్రాణానికి ప్రాణం. ఆమె చెప్పిందినీ గురించి. చిన్నతనంలోనే ప్రేమిస్తుండటం కూడాను" తన ప్రేమ కృష్ణుడు ఆలపోతున్నందుకు బాధపడుతూ కంట తడిపెట్టింది వాణి.

"...అందుకే...చిన్నా......అందుకే

మంచే...భరించలేను"—జేబులో తడుముకొని రుమాలు కానక తన చొక్కా కాలరుతో ఆమె కన్నీరు తుడిచేశాడు. "ఇదిగో యీ కాలరు కంటుకున్న కన్నీటి సాక్షిగా చెబుతున్నాను నీకు తప్ప మరొకరికి నా హృదయంలో స్థానంలేదు...లేదు ముమ్మాటికి... నమ్ము నామాట..."భీకర ప్రతిజ్ఞ చేసి పాకేసాడు.

"ఆమె నన్ను చూడలేదు. నే నామెను చూడలేదు కదా, నీతో ఎలా చెప్పింది" ఆశ్చర్యపడుతూ అడిగాడు.

"నా ఆల్బం చూపించాను. అందు నీ ఫొటోలు చూసి నీపేరడిగింది...చెప్పాను నివు తనకు తెలుసునంది. అందుకు తార్కాణం—ఆకళ్ళు...కుడికంటి, క్రింద రెప్పపైనున్న చార—చాలునంది జీవితంలో మర్చిపోకుండా వుండటానికి. నిన్నప్పుడు, యిప్పుడూ ప్రేమిస్తూనే వుందట, ఇకముందు కూడా...నిన్ను చూడాలని వుందని నీదర్శనం ఇప్పించమని కోరినట్లు నీతో చెప్పమంది."

"ఓ...మైగాడ్...చంపావు రా!" అరచాడు. "వాణీ నీవు నన్ను పరీక్షిస్తున్నావా? నేను చూడ నామెను. ఆమెకు యీ గుండెలో స్థానంలేదు. నీకంత అనుమానంగా వుంటే నాకళ్ళల్లో కళ్ళుంచి సత్యాన్ని అన్వేషించు...నా హృదయం "వాణీ...వా...ణీ...నారాణీ" అని ఎలా స్పందిస్తుందో చెవియొగ్గి విను." అంటూ లాల్చీ బొత్తాములు విప్పేస్తున్నాడు.

"మోహన్ నాకు తెలుసు నీ ప్రేమ. అయినా ఆమె నిన్ను చిన్ననాటి నుంచీ ప్రేమిస్తుంది. వాళ్ళు ఆంధ్రులు...పైగా మీవారు. కాబట్టి అన్ని విధాల మీకు తగి వుంది. ఆమెను తప్పక వివాహం చేసుకొండి. మీకు దూరమయి వుండటమంటే నాకూ కష్టంగానే వుంటుంది. కాని నా స్నేహితురాలి కొరకు నా ప్రేమను త్యాగం చేసాననే సంతృప్తి అయినా వుంటుంది'-ఆయాసంగా వూపిరి పీల్చుకుంది వాణి.

> ఒకఅబ్బాయి తన తండ్రితో కూడా జంతు ప్రదర్శనశాలలోనికి వెళ్ళేడు. బోనులోనున్న సింహామునుచూచి
>
> అబ్బాయి: నాన్నా "ఆ సింహాము నిన్ను మింగితే నేను ఏనంబరు బస్సులో వెళ్ళాలో చెప్పు" అన్నాడు.
>
> జి. కస్తూరి (హైదరాబాదు)

'వాణీ లక్ష చెప్పు. నేను వినను' కోపంతో అన్నాడు..

"పోనీ ఒకసారి కలుసుకొండి, సాయంకాలం ఆరుగంటలకు 'ధాకురియా లేక్స్' అవతలి తట్టునవున్న పార్కులో సూర్య కాంతినిబట్టి కాల నిర్ణయము చేసే ఘటికాయంత్రం వద్దనున్న తిన్నెపై కూర్చొని మీ రాకకై వేచియుంటానని చెప్పింది. వెళ్ళండి వెళ్ళక తప్పదు" ఇది ఆమె ప్రార్థన ... నా కోరికకూడ" అంటూ అతను చెప్పేది వినదలంచుకొనక చరచరా వెళ్ళిపోయింది వాణి.

కళ్ళుమూసుకొని నొసటిని చిట్లించి ఘట్టిగా ఆలోచించేస్తున్నాడు కృష్ణమోహన్ "వెళ్ళటమా? మానటమా?" అని.

... ... ...

నిర్ణీత సమయానికి, నిర్ణీత ప్రదేశంలో వాణి కోరిక మన్నించాలనే ఉద్దేశంలో హాజరయాడు కృష్ణమోహన్. పదహారేండ్ల ఎలప్రాయంపు కన్నెపడు చోకరుక ఆకాశంలోని చంద్రరావు ఆగమనాన్ని గమనిస్తూ వెనుక వచ్చి నిల్చున్న కృష్ణమోహన్ ఆగమనాన్ని గమనించలేదు,

కృష్ణమోహన్ ఆమె వెనుక నిలబడి ఆమె ముఖాన్ని చూడ్డానికి ప్రయత్నించకుండా మెడపై నుండి క్రిందకు చూస్తూ ఏమిటో అన్వేషణ చేస్తున్నాడు.

అతగాడు విడచే వేడి నిశ్వాసాల వల్ల వెనుకకు తిరిగి చూసింది ఆయువతి చిరునవ్వుతో.

కృష్ణమోహన్ కొయ్యబారి పోయాడు.

'మోహన్ ఏమిటలా చూస్తున్నావు, నన్ను పోల్చుకోవటంలేదా?' తెలుగులో మృదువుగా అడిగింది.

"యూ. ఫూల్ నీవా వా...ణి" యింకా ఏదో చెడామడా తిడదామనుకుంటూంటే అతనికా క్రమకలుగనీయకుండా చేద్దామనే ఉద్దేశ్యంతో మధ్యలోనే అందుకొని "చిన్న సవరణ...వాణి కాదు వాణి" అని కిలకిలా నవ్వింది వాణి. కాదు కాదు వాణిగా మారిన వాణి ఉహూ...వాణిగా చెలామణీ అయ్యే వాణి...

"ఇన్నాళ్ళింత కాలం నీవూ మీ నాన్నగారు మోసం చేసారు" ఉక్రోషాన్ని కక్కేస్తున్నాడు.

మిమ్మెవరు మోసపొమ్మన్నారు. మీ ప్రేమ ఎంత ఘట్టిదో తెల్సుకోవటానికి యీ నాటక మాడాను. నాన్నగారిక్కూడా ముందే చెప్పాను ఏమీ చెయ్యొద్దని. అంతటి అలా చూస్తున్నారు—తప్పుకదూ మెత్తగా మృదువుగా అంది.

ఇక అక్కడవుంటే ఆ కొంటెకళ్ళబ్బాయి కొంటెకాదయి కొంటెచేష్టలు చేస్తాడని కొంటెమాపులు కొన్ని విసరి పారిపోయింది.

★